# నాన్నగారి వ్యాసాలు



సంకలనం

**డా॥ సి. భవానీదేవి**

# నాన్నగారి వ్యాసాలు

**శ్రీ కోటంరాజు సత్యనారాయణశర్మ గారి**
**సహస్ర పూర్ణచంద్ర దర్శన సందర్భ ప్రచురణ**

*సంకలనం*

**డా॥ సి. భవానీదేవి**

**హిమబిందు పబ్లికేషన్స్**
#102, గగన్‌మహల్ అపార్టుమెంట్సు, రోడ్ నెం.6,
దోమలగూడ, హైదరాబాద్ – 500 029.
ఫోన్ : 040–27636172

# నాన్నగారి వ్యాసాలు

**శ్రీ కోటంరాజు సత్యనారాయణశర్మ గారి**
**సహస్ర పూర్ణచంద్ర దర్శన సందర్భ ప్రచురణ**
**2009**

సంకలనం
**డా॥ సి. భవానీదేవి**

వెల : **రూ. 60-00**

*ప్రతులకు*
**హిమబిందు పబ్లికేషన్స్**
#102, గగన్‌మహల్ అపార్టుమెంట్సు, రోడ్ నెం. 6,
దోమలగూడ, హైదరాబాద్ - 500 029.
ఫోన్ : 040-2763 6172

**శ్రీ కోటంరాజు సత్యనారాయణశర్మ**
అడ్వకేట్, శిఖరంవారి వీధి, బాపట్ల - 522 101.
ఫోన్ : 08643-22 4018

*టైప్‌సెట్టింగ్*
**బాలాజీ గ్రాఫిక్స్**
గాంధీనగర్, హైదరాబాద్. ఫోన్ : 27607125

*ముద్రణ :*
**సాయిలిఖిత ప్రింటర్స్**
ఖైరతాబాద్, హైదరాబాద్. ఫోన్ : 65545979

# మిత్రవాక్యం




– డా॥ భద్రిరాజు కృష్ణమూర్తి

PhD (Pennsylvania), FRSE,
Hon.DLitt (S.V.U; Dravidian U), Fellow, Sahitya Akademi, New Delhi
Professor of Linguistics, Osmania University (Retd.)
Former Vice-Chancellor, University of Hyderabad
H.No.12-13-1233, "Bhaarati", Street 9, Tarnaka,
Hyderabad - 500 017. Tel : 27005665


గుంటూరు హిందూ కాలేజీలో ఇంటర్‌మీడియేట్ చదివిన రెండేళ్ళు (1943–45), సత్యమూ నేనూ సహాధ్యాయులం. మా ఇద్దరికీ సాహిత్యాభిలాష ఉండేది, మా ఇద్దరి ఆర్థికస్థితిగతులూ తుల్యం; ఆరోజుల్లోనే నేను ప్రౌఢంగా పద్యాలు రాసేవాణ్ణి. 'ఏరా' అంటే 'ఏరా' అని పిలుచుకొనేంత చనువు మా ఇద్దరిమధ్య ఏర్పడ్డది. తెలుగు అధ్యాపకులకు (పళ్ళె పూర్ణప్రజ్ఞాచార్యులు, పిల్లలమర్రి హనుమంతరావుగార్లు, మొ. వారికి) మేమంటే ఇష్టం. మరికొందరు సహాధ్యాయులతో కలిసి "ఆంధ్రసాహిత్య మండలి" అనే రచయితల సంస్థను సత్యమూ నేనూ స్థాపించాం. ఆ పేరుతో మా ఊళ్ళలో కొన్ని సభలు నిర్వహించాం.

ఇంటర్మీడియేట్ ప్యాస్ అయింతర్వాత మాదార్లు వేరైనాయి. అతను ఉద్యోగంలో చేరాడు. నేను అప్పుడు (1945) గుంటూరులో ఉన్న ఆంధ్ర యూనివర్సిటీలో తెలుగు ఆనర్స్‌లో చదువు కొనసాగించటానికి చేరాను. ఆపై రెండేళ్ళూ వాల్తేరులో చదివాను. అతను కాకినాడ, చిత్తూరు మొదలైన చోట్ల పనిచేసి 1948కి మళ్ళీ గుంటూరు చేరాడు. నేను ఆనర్సు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడినై గుంటూరు హిందూకాలేజీలో స్పెషల్ ట్యూటర్ ఉద్యోగంలో చేరాను. మళ్ళీ మా స్నేహం ఒక ఏడాదిపాటు కలిసి ఉండటంతో బలీయమైంది.

1949లో నేను ఆంధ్రా యూనివర్సిటీలో తెలుగుశాఖలో ఉపన్యాసకుడిగా ఎంపికై వాల్తేరు వెళ్ళాను. రేపల్లెలో 1950 ఫిబ్రవరి 26న జరిగిన నా వివాహానికి సత్యం వచ్చాడు. 1950 మే 26న జరిగిన అతని పెళ్ళికి, సత్యం కోరికమేరకు బెజవాడకు మా గురువులు పళ్ళె పూర్ణప్రజ్ఞాచార్యులవారిని గుంటూరు నించి నాతో తీసుకుని వెళ్ళాను. ఆ సందర్భంలో మూడుపద్యాలు రాసి చదివాను (చూ. నా చిన్ననాటి పద్యాలు (1998), సుమిత్రయి, పుట 15).

సత్యం నాకంటే రెండేళ్ళు పెద్ద; నన్ను 'తమ్ముడూ' అంటుండేవాడు. అతని సహస్రపూర్ణచంద్రదర్శనోత్సవ సందర్భంగా అతని రెండో కూతురు, ప్రసిద్ధ కవయిత్రి, డా॥ చిల్లర భవానీదేవి అతను రాసిన వ్యాసాలన్నిటినీ సేకరించి చిన్న పుస్తకంగా అచ్చు వేయించటానికి చేస్తున్న ఈ ప్రయత్నం అభినందనీయం. ఈ సంకలనంలో 1945-62 మధ్య అప్పుడప్పుడు సత్యం రాసిన ఎనిమిది వ్యాసాలున్నాయి. అతను ఉద్యమశీలి; సంస్కృతభాషాప్రచారిణీసభకు కార్యదర్శిగా చాలా ఏళ్ళుండి ఆ భాషా వ్యాప్తికి ఎంతో కృషిచేశాడు. సంస్కృతభాషను గురించి, సమకాలీన విద్యావిధానంలోని లోపాలను గురించి రాసిన వ్యాసాలు అతని స్వతంత్రాలోచనావిధానాన్ని ఆవిష్కరిస్తాయి. కొన్ని వ్యాసాలు అతని తెలుగు సాహిత్యాభిలాషను ప్రదర్శిస్తాయి. సత్యం తన ఉత్తరజీవితం ప్రధానంగా న్యాయవాద వృత్తికీ భగవచ్చింతనకు వినియోగించాడు.

నా మిత్రుడు శ్రీ కోటంరాజు సత్యనారాయణ శర్మ, సతీసమేతంగా శతవసంతాలకు తక్కువగాకుండా ఆరోగ్యంతో జీవించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

హైదరాబాద్,
05-07-2009.

# భ్రాతృదేవోభవ



**– ఆచార్య కోటంరాజు రామకృష్ణశర్మ**
M.Com., M.Litt., Ph.D.
Dean, Faculty Commerce & Business Management
Osmania University
Principal, College of Commerce & Business Management

మా అన్నయ్యగారు కోటంరాజు సత్యనారాయణశర్మగారి 'సహస్ర పూర్ణచంద్ర దర్శనం' సందర్భంగా వారి కుమార్తె ప్రముఖ రచయిత్రి డా॥ చిల్లర భవానీదేవి సహస్ర పూర్ణచంద్ర దర్శకుని గూర్చి 'నాలుగు మాటలు' వ్రాయమని కోరగా నేను వ్రాయడానికి సాహసిస్తున్నాను.

"పురుషులందు పుణ్యపురుషులు వేరయా" అని వేమనగారు చెప్పినట్లు, అన్నయ్యగారి బహుముఖవ్యక్తిత్వచిత్రణ చాలా కష్టమైన విషయం. అయినా అటువంటి బహుముఖప్రజ్ఞామూర్తి గూర్చి నా స్మృతిలో నిక్షిప్తమై ఉన్న కొన్ని జ్ఞాపకాలను రేఖామాత్రంగా చెబుదామనుకుంటున్నాను. మా అమ్మగారు కీర్తిశేషులు శ్రీమతి కోటంరాజు సుబ్బాయమ్మ గారు అన్నగారి గూర్చి చెప్పిన విషయాలను కూడా ఇందులో పొందుపరచడమైనది.

వ్యక్తులు చేసినవి, సాధించినవి ఇసుమంత అయినా, అనంతమైన ప్రచారానికి చోటుచేసుకుంటున్న ఈ రోజులలో, అటువంటి ప్రచారం పట్ల ఆసక్తి చూపని ఒక విశిష్ట వ్యక్తికి సంబంధించిన విషయాలను మొదటిసారిగా సంకలనం చేసి అక్షరరూపం ఇచ్చి అతని వ్యక్తిత్వ రూపచిత్రణకు చేసిన ఈ చిరుప్రయత్నమే ఈ 'నాలుగుమాటల' ఉద్దేశం.

వరుసగా ఆడపిల్లల తర్వాత వంశాంకురంగా మగబిడ్డ కావాలని

మా అమ్మగారు దీక్షతో చేసిన సత్యనారాయణవ్రతాల ఫలితమే, సత్యదేవుని ప్రసాదమే సత్యనారాయణశర్మగారు.

స్వీయానుభవానికి వచ్చిన శర్మగారి జీవితంలో గల ముఖ్య అంశాలను క్రోడీకరించి వారి వ్యక్తిత్వ చిత్రణను ఆరు కోణాలలో ఆవిష్కరించదలచాను :

అవి : (1) ఆధ్యాత్మికత

(2) సాహిత్యసేవ

(3) సనాతన దృక్పథము

(4) ఉద్యోగపర్వం

(5) ఇంటింటి రామాయణము

(6) సామాజిక స్పృహ

## (1) ఆధ్యాత్మికత

"పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది" అన్నట్లు శర్మగారికి విద్యార్థిదశనుండే భగవత్‌చింతన, ఆధ్యాత్మిక ఆసక్తి, సంస్కృతి సంపద పరిరక్షణ, వంటి గుణగణాలు అలవడినాయి. పొన్నూరు హైస్కూల్‌లో విద్య నార్జించుచున్నప్పుడే మా అమ్మగారి సూచన మేరకు చేసిన రామనామ స్మరణతో నాలుగుమైళ్ల నడక తదుపరి జీవితంలో ఆధ్యాత్మిక బాటకు దోహదం చేసిందని చెప్పవచ్చు.

శర్మగారికి శాస్త్రోక్తంగా చిన్నతనంలోనే ఉపనయన సంస్కారం జరిగింది. బాల్యం నుండే రోజూ సహస్రగాయత్రి, అగ్నిహోత్రం, ఉపాసన ఫలితంగా గాయత్రీమాత ప్రసన్నం పొందారు. తాదాత్మ్యంలో, స్వప్నంలో గాయత్రీమాత కట్టెదుట ప్రత్యక్షమైన అనుభూతిని పొందారు. తాను పొందిన ఆధ్యాత్మికానుభూతిని ప్రతిబింబిస్తూ ఈ మధ్య శర్మగారు "గాయత్రి బ్రహ్మ విద్య" అను గ్రంథాన్ని కూడా వెలువరించారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముఖ్యంగా పేర్కొనదగినది ప్రతి సంవత్సరం మార్గశిరమాసంలో 'గీతాజయంతి' ఉత్సవాలను జరపడం. 'గీతా ప్రచార

పరిషత్‌ను 50 సంవత్సరాల క్రితమే స్థాపించి, అప్పటినుండి అవిచ్ఛిన్నంగా, స్వంత నిధులతో ప్రతి సంవత్సరం 'గీతాజయంతి'ని జరపడం. గీతాచార్యుని పట్ల శర్మగారికి గల అకుంఠిత భక్తినీ, అంకితభావననూ ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమాన్ని రెడ్డిపాలెం (చేబ్రోలు) లక్ష్మీకాంతానందయోగి వర్యులు 1960 దశకంలో మా స్వంత గ్రామం ములుకుదురులో ప్రారంభించారు. ప్రముఖ పండితులు ఎంతో మంది మూడు రోజులు జరిగే కార్యక్రమంలో గీతోపన్యాసాలు చేస్తుండేవారు. వీరిలో బ్రహ్మశ్రీ ధర్మాల సుబ్బరాయశాస్త్రిగారు, విష్ణల సన్యాసిశర్మగారు, శ్రీమాన్ నారాయణం రామాచార్యులుగారు, మల్లాప్రగడ రంగారావుగారు, పి.బి.ఎన్. కాలేజి ప్రిన్సిపాల్ గుఱ్ఱం సుబ్బరామయ్యగారు వంటి ఉద్దండులు ఉన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా నాగరాజశర్మగారి కృష్ణలీలాతరంగములు, హరికథలు, సంగీత కచ్చేరీలు, అనీఫా నాట్యబృందం వారి 'రాసక్రీడా కృష్ణలీలలు' వంటి కార్యక్రమాలు జరుగుతుండేవి.

వారు గీతాజయంతి ఉత్సవాలే కాకుండా, సంవత్సరం పొడుగునా ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఇప్పటికీ జరుపుతూ ఉన్నారు. 'రామాయణ ప్రవచన' కార్యక్రమాలు, యజ్ఞాలు, యాగాలు నిర్వహిస్తున్నారు. శర్మగారికి పండితులు, వేదాంతులు చేసిన ఆధ్యాత్మిక ప్రసంగాలు వినడం పట్ల చాలా ఆసక్తి. ఉపన్యాసాల సారాంశాన్ని నోటు పుస్తకాలలో భద్రపరిచారు. తాను రాసుకున్న నోట్స్‌కూ, భగవద్గీతపై రాసుకున్న వ్యాఖ్యానాలకూ, పుస్తకరూపం ఇస్తే ఉద్గ్రంథము అవుతుంది. అంతేకాకుండా, భగవద్గీత, రామాయణం, భారతం, భాగవతం వంటి ఇతిహాసాల మీద శర్మగారు ఆంధ్రదేశంలో ఎన్నో ఉపన్యాసాలిచ్చారు. అందరి ప్రశంసలు పొందారు.

### (2) సాహిత్యసేవ

శర్మగారికి విద్యార్థిదశ నుండే సాహిత్యాభిలాష విశేషంగా ఉన్నది. గుంటూరు హిందూ కళాశాలలో ఎఫ్.ఎ., బి.ఎ. పట్టభద్రులైనారు. బి.ఎ.లో ఆంగ్లసాహిత్యం, తెలుగు సాహిత్యం, ఆర్థిక శాస్త్రాలను ముఖ్య పాఠ్యవిషయాలుగా

చదివారు. తెలుగు సాహిత్యంలో అత్యధిక మార్కులు సాధించినందుకుగాను ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారు స్వర్ణపతకమును బహూకరించారు. విద్యార్థి దశనుండే వ్యాసరచన, వక్తృత్వము, పద్యరచన, ఉపన్యాస కార్యక్రమాల పట్ల చాలా మక్కువ కనబరిచేవారు. శ్రీమాన్ ఎక్కిరాల కృష్ణమాచార్యులు గారు, హిందూ కళాశాలలో శర్మగారి స్నేహితులు, సహవిద్యార్థులు. మరొక సహవిద్యార్థి ప్రపంచ ప్రఖ్యాత భాషాశాస్త్రవేత్త ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు. వీరు హైద్రాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా చేశారు. తర్వాతి కాలంలో ఆంధ్రవిశ్వ కళాపరిషత్తులో ఉన్నత చదువులు అభ్యసించి ఆయా రంగాలలో ఉన్నత శిఖరాలు అధిష్టించారు. శర్మగారు ఇప్పటికీ తన విద్యార్థిదశ గూర్చి, ఆ ప్రముఖులతో గల సాన్నిహిత్యం గూర్చి తలుచుకుంటూ, కుటుంబ ఆర్థికపరిస్థితుల కారణంగా వారితోబాటు ఉన్నత చదువులకు (ఎం.ఎ., పిహెచ్.డి.) ఆంధ్రవిశ్వకళాపరిషత్తుకు వెళ్లలేకపోయానని అనుకుంటుంటారు.

శర్మగారు ఆదాయపుపన్ను శాఖలో (ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్) ఉద్యోగంలో జేరినప్పటికీ సాహితీ వ్యాసంగం పట్ల అధిక ఉత్సాహం చూపారు. చిత్తూరులో ఉన్న 'చిత్తూరు-సంస్కృతభాషా ప్రచారిణీ సభ"కు కార్యదర్శిగా చాలాకాలం పనిచేశారు. హైదరాబాదు ఉన్నత న్యాయస్థానం (High Court) లో జస్టిస్ జగన్‌మోహన్‌రెడ్డి గారి వద్ద ఉద్యోగం చేస్తున్న రోజులలో కూడా 'సంస్కృత ప్రచారిణీ సభ'కు ముఖ్యకార్యదర్శిగా, అనేక కార్యక్రమాలను హైదరాబాదులో నిర్వహించారు. ప్రచారిణీసభ శాఖలను గుంటూరులో నెలకొల్పి, వారి స్నేహితుడు ప్రముఖ సంస్కృత పండితుడు శ్రీ నేతి సుబ్బారావు గారి సహకారంతో ఎన్నో సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా విద్యార్థులకు సంస్కృత తరగతులు, పరీక్షలు నిర్వహించి, సంస్కృత భాషావ్యాప్తికి, భాష పట్ల విద్యార్థిలోకంలో అభిలాష కలుగచేయడానికి శర్మగారు చేసిన కృషి ఎంతో ప్రశంసనీయము. ఆ నిస్వార్థ కృషిని సంస్కృతభాషా సేవాతత్పరతను దృష్టిలో ఉంచుకొని కాబోలు, నాతోబాటు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పనిచేసిన గురుతుల్యులు శ్రీమాన్ చలమచర్ల

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=812](http://kinige.com/kbook.php?id=812)**

* * *

**Read other books of Dr. C. Bhavani Devi @**

**[http://kinige.com/kbrowse.php?via=author&id=260](http://kinige.com/kbrowse.php?via=author&id=260)**